# 60. (141)

"త్వరగా వెళ్ళి తొట్టిలో పండుకొని యున్న శిశువును చూచిరి" లూకా 2:16

1. కంటిని గొప్ప ముత్యము - పొందితి హర్షము తింటిని జీవాహారము - గ్రోలితి స్నేహము
2. మాత పితృడు యేసుడ - ద్భుత రాజాయనే గుడ్డలు చుట్టబడెను - మందల కాపరి
3. ఆదియంత రహితుడు - జ్యోతిర్మయ ప్రభు నార్తులకు నాయకుడు - జాతిగోత్రరహితుడు
4. యూదా గోత్రంపు సింహమా-పితృల దైవమా నాధా నా హేమ మకుటమా-పాదముల బడితిమి
5. కర్తాదికర్త యేసువా - రాజాధిరాజవు షారోను రోజా పుష్పమా - మరల వత్తువు
6. మార్గం సత్యం జీవమా - రోషంపు దేవుడా కున్కని యాజకుండవు - ప్రకాశమయుడా
7. హల్లెలూయాకు పాత్రుండా - ఎల్లరి రక్షకా రాతి గుండె కరిగింతువు - నీవే సమస్తము